18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

బుధవారం | 02 ఏప్రిల్ 2025 | పేజీలు 10


## నీటి తొట్టెల నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో సంబరాలు**

**ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట**



కదిరి, మేజర్ న్యూస్: గ్రామాల్లోని పశువుల దాహార్తి తీర్చడానికి నీటి తొట్టెల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్య తీస్తోందని అందులో భాగంగానే మంగళవారం కదిరి రూరల్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామం వద్ద ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నీటి తొట్టెల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలందరూ సంబరాలు జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్నికలను ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కో హామీని అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. అందులో భాగంగానే వితంతు, వృద్ధులకు 4000 పింఛన్ అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీని పింఛన్ లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వచ్చి ఉద్యోగులు అందిస్తున్నట్లు తెలిపారు. గడిచిన 10నెలల కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

మిగతా 2లో






### జిల్లా వ్యాప్తంగా యథేచ్ఛగా విక్రయాలు...

నామమాత్రపు దాడులకే పరిమితమైన ఎక్సైజ్ అధికారులు

ప్రాథమికంగా కల్తీ జరిగినట్టు రూడీ అయినా చర్యలు జాప్యం...

కల్లు ప్రియుల ప్రాణాలు గాల్లో దీపాలు

# తెల్లనిదంతా.. కల్లు కాదు!

మండువేసవిలో ఒంటిని సహజంగా చల్లపరిచే కల్లుకు ఎంతో డిమాండ్ ఉంటుంది. సహజ సిద్ధమైన కల్లును తాగడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అదే కల్లు కల్తీ అయితే ఎన్నో దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. నెమ్మది నెమ్మదిగా అది ప్రాణాల మీదకు తెస్తుంది. అలాంటి కల్తీ కల్లును ఎక్కడికక్కడ అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతుండడంతో అనంతలో కల్లు ప్రియుల ప్రాణాలు గాల్లో దీపాలుగా మారాయన్న అపవాదును మూటగట్టుకుంటున్నారు.

03



## వైభవంగా కోటిపి చౌడేశ్వరి దేవి అమ్మవారి రథోత్సవం

హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధిలోని కోటిపి గ్రామంలో చౌడేశ్వరి దేవి అమ్మవారి రథోత్సవం వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినాన ప్రత్యేక పూజలు ప్రారంభమై మూడవరోజు అమ్మవారిని పల్లకిలో ఊరేగింపు నిర్వహించి రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం అమ్మవారి రథోత్సవం ఘనంగా జరిగింది. ఆంధ్ర కర్ణాటక నుండి భారీగా భక్తజనం హాజరై అమ్మవారి రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. యువత చౌడేశ్వరి దేవి అమ్మవారి తేరును లాగి తమ భక్తిని చాటుకున్నారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.



## ఇళ్ళ వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ


### ఎమ్మెల్యే, కలెక్టర్

అభివృద్ధిలో రాయదుర్గాన్ని అగ్రభాగాన నిలుపుతాం

- ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు
- సజావుగా ఎన్టీఆర్ భరోసా పథకం పెన్షన్ల పంపిణీ
- ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంత జిల్లా మూడో స్థానంలో ఉంది
- వేసవికాలంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారికి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం దేవాలయానికి చెందిన కళ్యాణమండపంలో ప్రజల నుంచి వారు ఆర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలు విప్, జిల్లా కలెక్టర్ కి శాలువా కప్పి సన్మానం చేశారు.

04



### ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునీకరణకు

## మరింత చర్యలు చేపడతాం

**గుంతకల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విల్సన్ బాబు**

ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునీకరణకు మరిన్ని చర్యలు చేపడతామని గుంతకల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విల్సన్ బాబులు తెలిపారు.

08

## పశువుల సంరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది... దేగల లలితమ్మ,కృష్ణమూర్తి



శింగనమల,మేజర్ న్యూస్ : ప్రస్తుతం వేసవిని దృష్టిలో పెట్టుకుని పశువుల సంరక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని సర్పంచ్ దేగల లలితమ్మ, అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో వేసవిలో పశువుల సంరక్షణకు నీటి తొట్టెల ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మోహన్, టిడిపి నాయకులు కురువ ఓబులపతి, ఆదిరెడ్డి, లక్ష్మయ్య,శివయ్య, నరసింహుడు, ఓబులేసు, మల్లికార్జున, ప్రసాదు, తాండ వెంకటప్ప,వడ్డే రామాంజనేయులు,వడ్డే నల్లప్ప,సురేష్, బెస్త రంగనాయకులు, బాలబ్రహ్మం ఆచారి,బెస్త రామచంద్ర,బెస్త ఓబులపతి,బెస్త అంకన్న,జనార్దన్ , దేగల రమేష్ , శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

### మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీబీవీ బాలికల పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలుగా పదవ తరగతి పరీక్షలను నిర్వహించారు. ఈ సంవత్సరం జిల్లా అధికారులు పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో ఈ సంవత్సరం ఎలాంటి అవతవకలు జరగకుండా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు . రెండు పరీక్ష కేంద్రాలలో 286 మంది విద్యార్థులు సోషల్ పరీక్షకు హాజరు కావలసి ఉండగా నలుగురు విద్యార్థులు గైర్హా హాజరు అయినట్లు తెలిపారు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన ఇన్విజిలేటర్లులకు, ఎగ్జామినేషన్ చీఫ్ , మెడికల్ సిబ్బందికి, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్త్ నిర్వహించిన కూడేరు సీఐ రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నేసేపేటకు సిమెంట్ రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభిస్తాం

### మురికి కాలువ పై వంతెన నిర్మించండి... నాయకులకు కాలనీవాసులు విజ్ఞప్తి



కనేకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం కరెంట్ ఆఫీస్ నుండి నేసేపేటకు పోయే దారిలో దారి దాదాపు 30 సంవత్సరాల క్రితం సిసి రోడ్డు వేశారు. రోడ్డంతా పాడైపోయి గుంతలమై పోవడంతో ఆ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఎట్టకేలకు ఈ రోడ్డుకు మోక్షం లభించింది. రెండు, మూడు రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభిస్తున్నట్లు దేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజు, మండల కన్వీనర్ లాలెప్ప తెలిపారు. పెన్షన్ పంపిణీ చేయుటకు నేసే పేటలో వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులకు శ్రీనివాసులు మురికి కాలువ పై వంతెన నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. మురికి కాలువను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు, మండల కన్వీనర్ లాలెప్పా మాట్లాడుతూ మురికి కాలువపై వంతెన నిర్మాణము అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పనులు ప్రారంభిస్తామని ఆ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజు, కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జ్ చాంద్బాషా, మాజీ ఎంపీపీ కవిట్ మాబు ప్రసాద్, పవన్, ప్రెసిడెంట్ అనిల్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నీటి తొట్టెల నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

» మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాన్ని అభివృద్ధిలో ప్రగతి పథంలో పయనింప చేస్తున్నట్లు తెలియ జేశారు. ప్రతి పేదవారి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయ మని పేర్కొన్నారు. అలాగే ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలియ జేశారు. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్ల నిర్మాణాలతో పాటు తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్రామంలోనూ కనెక్షన్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అవినీతి దౌర్జన్యం ఆక్రమణలు తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. కనీసం రోడ్లు దెబ్బతిన్న తట్టెడు మట్టి వేయలేదని విమర్శించారు. అలాగే గ్రామాలలో పశువుల పెంపకం కోసం గోకులం షెడ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని మీరంతా మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని



ప్రజలకు సూచించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రాక సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి, దృశ్యాలువలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చెన్నకేశవులు సొసైటీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు, నాగేంద్ర, డిఎల్‌డిఓ రమేష్ బాబు, ఎంపీడీవో పోలప్ప, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## డయాలసిస్ రోగికి పింఛన్ అందజేసిన తెదేపా సీనియర్ నాయకుడు, క్లస్టర్ ఇంచార్జ్ పాటిల్ మోహన్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కాదలూరు పంచాయతీలోని బాధనహల్ గ్రామానికి చెందిన బోయ కిష్టయ్య అనే దయాలసిస్ రోగికు పదివేల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేసిన తెదేపా సీనియర్ నాయకుడు, క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దయాలసి పేషంట్లకు ముక్తి లభించిందని అన్నారు. అంతేకాకుండా ఎంతో ఆర్థికంగా ఉండే దయాలసిస్ పేషంట్లకు ప్రభుత్వం తరపున నెలనెల పదివేల రూపాయలు అందించడం ఎన్టీఆర్ పెన్షన్ ద్వారా అందించడం శుభదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నారాయణస్వామి, నాయకులు, దొడగట్ట రామాంజనేయులు, వంద్రప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో పదవ తరగతి పరీక్షలు మంగళవారంతో ప్రశాంతంగా ముగిసాయని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో చివరి పరీక్ష సాంఘిక శాస్త్రం రెండు పరీక్ష కేంద్రాల్లో 1. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2. శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, రెండు పరీక్ష కేంద్రాలలో 429మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయవలసి ఉండగా 418మంది పరీక్షలు వ్రాయగా 11మంది గైరాజరయ్యారని ఎంఈఓ తెలిపారు.

## బెలుగుప్ప మండలంలో “ఎన్టీఆర్ భరోసా” పెన్షన్ల పంపిణీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 5,659 పెన్షన్లకు గాను 5345 పంపిణీ చేయడం జరిగిందని 94.45 శాతం పెన్షన్లు పంపిణీ అయిందని, మిగిలిన పెన్షన్లు రేపు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మురడి ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ దంపతులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మురడి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మురడి ఎంపిటిసి సభ్యుడు తలారి గంగాధర్ దంపతులు. ఈ సందర్భంగా ప్రత్యేక హోమంలో పాల్గొని స్వామివారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి కృపాకటాక్షాలు గ్రామస్తులపై ఉండాలని , పచ్చని పొలాలు వెలుగుల ఆనందోత్సవంలో అంజన్న ఆశీస్సులు గ్రామస్తులపై, రైతులపై ఉండాలని ఎంపీటీసీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పరంధామయ్య , నాయకులు చన్న వీర, తమ్మేపల్లి జయరాం గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు తల్లి పాలు పట్టించండి

### తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యం : ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ను, అంతరగంగలోనూ అంగన్వాడి సెంటర్ను ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి మంగళవారం తనిఖీ చేశారు. అంతరగంగ గ్రామంలోని ఒక బాలింత ఇంటిని విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె పుట్టిన పిల్లలకు తల్లి ముర్రుపాలు తాపించాలని, చాలామంది పిల్లలకు సెరిలాక్స్,హార్లిక్స్ అలవాటు చేస్తున్నారని వాటిని తాపించకూడదని తెలిపారు, బాలింతలు పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా బలంగా బరువుగా ఉంటారు అని తెలిపారు. అంతర్గంగాలోని అంగన్వాడీ సెంటర్లో పిల్లలకు తినిపిస్తున్న భోజనము పరిశీలించారు, రికార్డులు తనిఖీ చేశారు, పిల్లలకు కొన్ని ఆక్టివిటీస్ చేపించారు, ఆమె అడిగిన ప్రశ్నలకు పిల్లలు సమాధానాలు చెప్పడంతో అంగన్వాడి టీచర్ను ప్రశంసించారు. కూడేరు అంగన్వాడి సెంటర్లో పిల్లల యొక్క ఎత్తులు బరువులు చూశారు. పిల్లలతో కొన్ని ఆక్టివిటీస్ చేపించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి, అసిస్టెంట్ సిడిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్లు కుమారి,లక్ష్మీదేవి, పాల్గొన్నారు.

## సిపిఐ నేతకు నివాళులర్పించిన నాయకులు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు డీజిల్ షెడ్ లో విధులు నిర్వహిస్తున్న రైల్వే రిటైర్డ్ అదేవిధంగా సిపిఐ మాజీ కౌన్సిలర్ మాధవ ప్రకాష్ తండ్రి కె భగవంతప్ప(85) స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలిసిన వెంటనే సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్రస్వామి, పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, రూరల్ కార్యదర్శి రాము రాయల్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు తలారి సురేష్, ప్రజానాట్య మండలి మండల అధ్యక్షులు ప్రసాదు వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భగవంతప్ప కుటుంబ సభ్యులంతా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐలో పలు రంగాలలో పనిచేసిన వ్యక్తులు వీరు. అలాంటి కుటుంబంలో ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరంగా భావిస్తూ వీరి ఆత్మకు శాంతి కలగాలని వీరి కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ తరపున ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర ఉద్యోగుల పోస్టును భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఎస్కేయూ నాయకులు రమణ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్.కె యూనివర్సిటీలో 33 డిపార్ట్మెంట్లు ఉండగా, విద్యార్థిని విద్యార్థులకు బోధించడానికి కేవలం 20 మంది ప్రొఫెసర్లు ఉండడం చాలా బాధాకరమన్నారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న 300 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేస్తామన్న ఎన్ డి ఏ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలన్నారు. యూనివర్సిటీలో చదువుతున్న పీజీ విద్యార్థుల కు శాపంగా మారినటువంటి జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీకి రెగ్యులర్ వీసిని కూడా నియమించలేని పరిస్థితిలో ఈ కూటమి ప్రభుత్వం ఉందని, విద్యార్థులకు విద్యను బోధించే కి ఉపాధ్యాయ నోటిఫికేషన్ విడుదల చేయాలని రమణ డిమాండ్ చేశారు.

## బెలుగుప్ప మండలంలో పశువుల నీటి తొట్టెల నిర్మాణాలకి భూమి పూజ

### పాల్గొన్న అధికారులు, టిడిపి నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పశువుల నీటి తొట్టెలు నిర్మాణాలకు భూమి పూజలు చేపట్టాలనే కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప మండలం, బెలుగుప్ప పంచాయతీలోని మండల పరిషత్ కార్యాలయం ముందర పశువుల నీటి తొట్టెలకు ఎంపీడీవో లక్ష్మీనారాయణ అధ్యక్షతన, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున ముఖ్యఅతిథిగా పాల్గొని మంగళవారం భూమి పూజల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లాలో బెలుగుప్ప మండలంలో అత్యధికంగా 93 పశువుల నీటి తొట్టెలు మంజూరు చేసుకోవడం జరిగింది. వీటి అంచనా మొత్తం 33,220 రూపాయలు. ఈ పశువుల నీటి తొట్టెలు వలన వేసవి కాలంలో పశువులకు ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. అదే విధంగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి మనిషికి కూడు, గుడ్డ, నీడ ఎలాగో మూగ జీవులైన పశువులకు కూడా పశుగ్రాసం, పశువుల పాక, మరియు పశువుల నీటి తొట్టెలు ఉండాలని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మక%శీ%గా తీసుకుని ఉపాధి హామీ పథకంలో నీటి తొట్టెలు నిర్మాణ కార్యక్రమం చేపట్టిందన్నారు. అలాగే రాష్ట వ్యాప్తంగా 51 కరువు మండలాలు ప్రకటించగా అందులో బెలుగుప్ప మండలం కరువు మండలంగా ప్రకటించారన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రత్యక్షంగా,



పరోక్షంగా ఎల్లవేళలా మన నియోజవర్గానికి, బెలుగుప్ప మండలానికి తోడ్పాటు అందిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ధన్యవాదములు తెలియజేశారు. అలాగే దుద్దెకుంట గ్రామంలో ఎంపీపీ పెద్దన్న, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, తగ్గుపర్తి గ్రామంలో సర్పంచ్ మౌనిక, సీనియర్ నాయకులు రాధాకృష్ణ, దబ్బర, వెంకటనాయుడు, దబ్బర వెంకటేశులు పశువులు నీటి తోట్టెలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మురళీ కృష్ణ, టీ ఏ లు, సూర్యప్రకాష్, స్వాతి, విజయ్, నాగేంద్ర, క్షేత్ర సహాయకుడు, తగ్గుపర్తి వన్నూరుస్వామి, బెళుగుప్ప శివ, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వితంతు పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ కేంద్రంలోని నేసే పేట గుడు గుండ్ల పద్మావతికి వితంతు పెన్షన్ ను తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ లాలెప్ప,క్లస్టర్ ఇంచార్జి ఆనంద్ రాజులు చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ ని వాటి నాయకులు మంగళవారం ఉదయం నుండి ప్రతి ఇంటికి పోతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జ్ ఆనందరాజులు మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం గుడి గుండ్ల రమేష్ అనే వికలాంగ పెన్షన్ దారుడు హార్ట్ ఎటాక్ తో మరణించాడు. మృతుడు రమేష్ భార్య పద్మావతికి అదే పెన్షన్ మంజూరు చేసి అందించడం తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి, చాంద్ బాషా, ఎక్స్ ఎంపీపీ, మాబుసాబ్, అనిల్, రాజన్న, మల్లికార్జున, హనుమంత రాయుడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు
# పెంచిన ప్రభుత్వం ఇది

### పింఛన్ తీసుకుంటున్న ప్రతి ఒక్కరి ఆనందం కనిపిస్తోంది.. అర్బన్ టిడిపి నాయకులు

### ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలకు పింఛన్ల పంపిణీల పాల్గొన్న నాయకులు

### 50 డివిజన్లు, 4 పంచాయతీలలో జోరుగా పింఛన్ల పంపిణీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే పింఛన్లు పెంచిన ప్రభుత్వం ఇది అని అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న నాయకులంతా మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 50 డివిజన్లు, 4 పంచాయతీలలో తొలిరోజు రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీ జరిగింది. నేరుగా ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో తాము పింఛన్ల పంపిణీ పాల్గొన్నట్లు తెలిపారు. ఒకటవ తేదీ నేరుగా ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తుండటంపై ప్రతి ఒక్కరిలో సంతోషం కనిపిస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా చంద్రబాబు నెరవేరుస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.

## తెల్లనిదంతా.. కల్లు కాదు!

అనంతపురం మేజర్ న్యూస్ :

### జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా కల్తీ కల్లు విక్రయాలు..

కల్తీకల్లు విక్రయాలు జిల్లా వ్యాప్తంగా యదేచ్ఛగా జరుగుతున్నాయి. ఈదుల నుంచి వచ్చిన కల్లు ను స్టాక్ పాయింట్లకు తరలించే సమయంలోనే కల్తీ జరిగిపోతుంది. ఒక లీటర్ స్వచ్ఛమైన కల్లుకు వివిధ రకాల కెమికల్స్ లేదా పౌడర్ కలపడం ద్వారా 10 లీటర్లు రూపాంతరం చేస్తున్నారు. కిక్ కోసం శాస్త్రీయతకు ఎక్కడ ఆస్కారం లేకపోవడంతో కల్తీ అయిన కల్లు ద్వారా దుష్పరిణామాలు ఎదురవుతున్నాయి. మెల్లమెల్లగా ఒళ్ళు గుల్ల చేసే కల్తీ కల్లు విక్రయాలు జిల్లా వ్యాప్తంగా యదేచ్ఛగా జరుగుతుంటే ఉక్కు పాదం మోపాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్నకు సమాధానం కరవవుతోంది.

### అనంతలో మాత్రమే నామమాత్రపు దాడులు..

కల్తీకల్లు విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో నేటి దినపత్రిక సూర్య వరస కథనాలు ప్రచురించింది. అయితే ఎక్సైజ్ అధికారులు జిల్లా కేంద్రమైన అనంతలో మాత్రమే దాడులు నిర్వహించి శాంపుల్స్ సేకరించారు. అయితే ప్రాథమికంగా కల్తీ జరిగినట్టు నిర్ధారించి వాటిని చిత్తూరు లోని ల్యాబ్ కు పంపినట్లు తెలిపారు. మరి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న కల్తీ కల్లు పై ఎక్సైజ్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తారో వేచి చూడాలి.

## సజావుగా పెన్షన్ పంపిణీ

### 94 శాతం పెన్షన్ పంపిణీ : మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పెన్షన్ కేంద్రాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కొన్ని కేంద్రాల వద్ద కమిషనరే స్వయంగా పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని 40 వార్డులలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పెన్షన్ను సచివాలయ సిబ్బంది ఇంటింటా వెళ్లి పంపిణీ చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని 40 వార్డులలో 18,032 మంది పెన్షన్ దారులకు 7 కోట్ల 84 లక్షల 63 వేల 500 రూపాయలను సకాలంలో పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీన 94 శాతం పెన్షన్లను మా సచివాలయ 258 మంది ఉద్యోగులు పంపిణీ చేయడం జరిగిం దన్నారు. పెన్షన్ పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈనెల మూడవ తేదీ లోపు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

## పశువుల తాగునీటి తొట్టె నిర్మాణానికి భూమి పూజ

### - ఎంపీడీవో సాయి మనోహర్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిమ్మలకుంట గ్రామంలో పశువుల నీటి తొట్టె నిర్మాణం కోసం భూమి పూజను ఎంపీడీవో సాయి మనోహర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో భాగంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని పశువుల తాగు నీటి అవసరాలను తీర్చుటకు పశువుల నీటి తొట్టె నిర్మాణం పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టడం జరిగింది అన్నారు. ఒక్కొక్క నీటి తొట్టేకు రూ.33,220లు ప్రకారం మండలం నందు ప్రస్తుతం 77 కొత్త వాటిని నిర్మాణం చేయడం జరుగుతుందని, వీటికి మొత్తం రూ.25,57,950లు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు.వీటిని ఉపాధిహామీ నిధులతో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మురళీ, టి ఏ చంద్రకళ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తేజ, ఎఫ్ ఏ. చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ రమణ, గ్రామ నాయకులు కుళ్లాయప్ప రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం పరిధిలో లంకాదహనోత్సవం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది ఉత్సవములులో భాగంగా తేదీ 01.04.2025 మంగళవారం రాత్రి 07.15 నిమిషాలకు శ్రీ కాశీ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం వద్ద లంకాదహనోత్సవము (బాణాసంచా వేడుక), అర్చన, వేద గోష్టి, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కె. వాణి, అనువంశిక ధర్మకర్త శ్రీ మతి కె.సుగుణమ్మ, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీ ఓంకారం వెంకటేశ్వరుడు, ఆలయ పర్యవేక్షకులు పి. వెంకటేశులు, అధికారులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ అనంతేశ్వర స్వామి దేవాలయంలో వసంత నవరాత్రుల వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వసంత నవరాత్రులలో భాగంగా మూడవరోజు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా మండలి వారి ఆధ్వర్యంలో సాముహిక పారాయణం కొనసాగింది. శ్రీ మణిద్వీప వర్ణన పారాయణం, శ్రీదేవి ఖడ్గమాల స్తోత్రం పారాయణం, మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలను వినియోగించారు. కార్యక్రమంలో మహిళలు భక్తులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ అందజేత



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలం కల గల్ల గ్రామానికి చెందిన గుజ్జుల గోవిందప్ప కు పెన్షన్ ఇవ్వాల్సి ఉండగా. అనారోగ్యంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండడంతో టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ మంగళవా రం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి పెన్షన్ అందజేశాడు. పెన్షన్ తీసుకున్న గోవిందప్ప సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, పెన్షన్ ఇచ్చినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసాడు, అలాగే ఆసుపత్రికి వచ్చి పెన్షన్ అందజేసిన ఉద్యోగి లక్ష్మీనారాయణకు ధన్యవాదాలు తెలియజేశాడు.

సూర్య
బుధవారం
॥ 02 ఏప్రిల్ 2025 ॥
www.suryaa.com
ANANTAPURAMU అనంతపురము PUTTAPARTHI శ్రీ సత్యసాయి




## వైభవంగా మురడి ఆంజనేయ స్వామి రథోత్సవం

### తరలివచ్చిన భక్త జన సంద్రం

**రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించిన పోలీసులు**

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని మురడి ఆంజనేయ స్వామి రథోత్సవం భక్తజన సందోహం నడుమ మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, ఆకు పూజ, పుష్పాలంకరణ, మహనివేదన, మహా మంగళహారతి, తదితర ప్రత్యేక విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈవో నరసింహారెడ్డి, ప్రధాన అర్చకులు రామాంజనేయులు, అర్చక సమైక్య మండల సభ్యుడు పవన్ తెలిపారు. అనంతరం ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి రథోత్సవములో కొలువు తీర్చారు. జన సంద్రోహం నడుమ భక్తులు వైభవంగా రథోత్సవ లాగారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ ఆధ్వర్యంలో హీరేహాళ్ గురు ప్రసాద్ రెడ్డి, కణేకల్లు ఎస్సై నాగమధు పోలీసులు హెడ్ కానిస్టేబుల్ కే. శ్రీనివాసులు, ధనుంజయుడు, పోలీసులు కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, నగేష్, నాగరాజు, బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా రస సిద్దేశ్వర రథోత్సవం

### - నేడు సిరిమానోత్సవం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణ సమీపం లో ఉన్న రససిద్దుల కొండపై వెలిసిన రససిద్దేశ్వర రథోత్సవం మంగళవారం సాయంత్రం కనులపం డువగా జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని కోటలోని కొల్లాపురమ్మ వీధి నుంచి గుర్రపు ప్రతిమలను నెత్తిన ఎత్తుకుని, మేళతాళాలు తప్పెట్ల నడుమ రససిద్దేశ్వరుడి ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ ఊరేగింపు శాంతనగర్ మీదుగా సిద్దుల కొండకు చేరుకుంది. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆశేష భక్త జనసందోహం మధ్య రథోత్సవం నిర్వహించారు. కాగా బుధవారం సాయంత్రం రససిద్దుల సిరిమానోత్సవనం నిర్వహించ నున్నట్లు ఆలయ. కమిటీ సభ్యులు తెలిపారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు ధన్యవాదాలు తెలిపిన ముస్లిం నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీ నాయ కులు మంగళవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ నాయకు లు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరామ్ కు మరియు వారి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామిలకు మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నామన్నారు. ఎందుకంటే సోమవారం ముస్లిం సోదరులు భావించే పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా మైదానం నందు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నమాజ్ చేసుకొని వచ్చినటువంటి ప్రతి ముస్లిం సహోదరులందరికీ కూడా ఆయన ఓపికతో కలిసి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసుకోవడం, పట్టణంలోని ప్రతి ముస్లిం సోదరులం దరికీ కూడా చాలా సంతోషకరమైన విషయంగా భావించినారు. తెలుగుదేశం పార్టీ మైనార్టీ సోదరులమందరము గుమ్మనూ రు జయరాం కుటుంబ సభ్యులందరికీ మా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సోదరులు గుజిరి మహమ్మద్, కాజా, 22 వార్డు పిఎస్ మస్తాన్, 2 వ వార్డ్ షేక్ ఫజులు, 35 వార్డ్ కె వలి భాష, 22 వ వార్డు టెంకాయల యూసుఫ్, 24 వార్డు సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ

▸▸ మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో రాయదుర్గం నియోజకవ ర్గాన్ని అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తాళ్లకెర గ్రామం లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇళ్లు, పెన్షన్లు కావాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ల డం జరిగిందన్నారు. గ్రామంలో రూ. 1. 47 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు మంజూరు చేస్తామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం, సబ్ సెంటర్ పునర్నిర్మాణం చేస్తామని, ఇల్లు, స్థలం లేని వారికి ఇల్లు, స్థలం అందించేలా చూస్తామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో స్థలం, ఇల్లు లేని వారు ఉండకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారని, పేదరికం లేని సమాజ నిర్మాణాన్ని సాధించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పేదల సేవలో ఉండాలని ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారన్నారు. గ్రామాన్ని ఏ రకంగా అభివృద్ధి చేయొచ్చు, అక్కడ ఏమైనా సమస్యలు ఉన్నాయా అనేది చూసుకొని ప్రభుత్వం నుంచి సహాయం చేసే ఒక మంచి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో ఈరోజు ప్రభుత్వ విప్ తో కలిసి పెన్షన్లను ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే సంబంధిత లబ్ధిదారుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం కావాలంటే చేయడం, సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడో స్థానంలో ఉందన్నారు. పెన్షన్ల పంపిణీ



కార్యక్రమం సజావుగా చేపట్టడం జరుగుతోందని, పూర్తిస్థాయిలో పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేసి ఏ గ్రామంలోగానీ, ఏ పట్టణంలో గానీ తాగునీటి సమస్య రాకుండా ప్రతి రోజు ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటన చేయడం జరుగుతోందని పేర్కొన్నా రు. వేసవికాలంలో ఎటువంటి సమ స్య లేకుండా తాగునీటిని అందించ డంతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రజలు తాగే నీటి నాణ్యత పరీక్షలు చేపట్టాలని హెల్త్ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కరువు జిల్లాలో ఎక్కడ వర్షం పడుతుందో అక్కడే నీటిని నిలబెట్టేలా వాటర్ స్టోరేజ్ స్ట్రక్చర్స్ ని కూడా ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆ తరువాత గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల నీటి తొట్టెకు విప్, జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. ఏడు రోజుల్లోగా పశువుల నీటి తొట్టెను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం రైతు రామప్పకు చెందిన పశువుల షెడ్ ను విప్, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన పశువుల షెడ్ ను సద్వినియోగం చేసుకోవాలని రైతుకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పీడి సలీమ్ భాష, జిల్లా పర్యాటకశాఖ అధికారి జయకుమార్ బాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ ప్రశాంత్ కుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ఘన స్వాగతం పలికిన సిసి హరి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఒకటి వీర క్షత్రియ ఆరాధ్య దైవమైన చౌడేశ్వరి అమ్మవారి పంచమ జ్యోతులు మహోత్స వానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మకు తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షు లు సిసి హరి ఆధ్వర్యంలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర జ్యోతుల మహోత్సవాలు పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొంటారని ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి ఘన స్వాగతం పలుకుతూ తమకు ఎంత ఆనందంగా ఉందని తెలియజేశారు. ఆమెకు నోటు పుస్తకాలు అందజేసి శిరసత్కారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ హరితో పాటు గట్ట మహేంద్ర, చింతా రామాంజనేయులు, గోపాల్, పూజారి శంకర తదితరులు ఉన్నారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి 25,116/- అందజేసిన

### వెంకటనాయుడు కుటుంబ సభ్యులు



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు గ్రామానికి చెందిన పో త్తూరు సుబ్బన్న వెంకట లక్ష్మమ్మ కుమారుడు వెంకట్ నాయుడు శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణం కోసం 25, 116/- రథ నిర్మాణ నిర్వహకులకు అందజేశాడు. ఈ సందర్భంగా వెంకట్ నాయుడు మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఈనెల 12 న జరిగే స్వామివారి రథోత్సవానికి కొత్త హంగులతో నూతన రథ నిర్మాణాన్ని చేపట్టడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు, ఈ మహత్తరమైన కార్యక్రమానికి నా వంతుగా 25,116/- లు అందజేయడం నా పూర్వజన్మ సుకృతంగా ఆ పార్వతి,పరమేశ్వరుని ఆశీస్సులుగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ నాయుడు కుటుంబ సభ్యులు మరియు రత నిర్వాహకులు కరణం నాగరాజు, అంకేసంగప్ప, సన్నీ రప్ప, కుమ్మర వెంకటరాముడు, మల్లికార్జున, అంకే రమేష్, ఆమిదాల రాము తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతలకు బోనాలు సమర్పణ..



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామం నందు నూతన సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించు కొని గ్రామ ప్రజలు మంగళవారం గ్రామదేవతలకు బోనాల సమర్పించారు, గ్రామ నడిమధ్యలో వున్న బొడ్రాయి దగ్గర కుబోనాలు తో మహిళలు పిల్లలు ఊరేగిం పుగా కలిసివచ్చి ఊరేగింపుతో గ్రామంలో ఉన్న గ్రామ దేవతలు అయినటు వంటి పోతులయ్యస్వామి, పెద్దమ్మ ,మరెమ్మ, కుంటేమ్మ, ముత్యాల మ్మ, సుంకలమ్మ గ్రామదేవతలు అయిన అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగినది, ఈ సందర్భంగా గ్రామ దేవతలను ప్రత్యేక అలంకరణలతో అలం కరించి వివిధ రకాల పుష్పాలతో ఆకు పూజలతో స్వాములవారిని శ్రద్ధలతో పూజించి మృక్కులు తీర్చడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రతి సంవత్సరం లాగానే బోనాల సమర్పిస్తే మంచి వర్షాలు పాడిపంటలు ప్రజలం దరూ ఆరోగ్యాలతో ఉంటారని ప్రజలకు నమ్మకం విశ్వాసం అనితెలియజే శారు... ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందా రామాంజనేయులు, మాజీ సర్పంచ్ కురుగుంట ప్రసాద్, పుట్టా నరేష్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరాములు, ఆదెన్న తదితరులు గ్రామ పెద్దలు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాలిసెట్ 2025కు ఉచిత శిక్షణ

### - ప్రిన్సిపాల్ సురేష్ బాబు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో పాలిసెట్ 2025 కు ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష లు వ్రాసిన విద్యార్థులందరికి ఏప్రిల్ 2వ తేదీ నుండి పాలిసెట్ కొరకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 30-4-25 వ తేదీ న పాలిసెట్ నిర్వహించ బడుతుందని, ఈ పరీక్ష కై ధర్మవరం పట్టణములో కూడా పరీక్ష కేంద్రాలున్నాయని తెలిపారు. పాలిసెట్ కొరకు ఆన్లైన్ లో వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చును అని తెలిపారు. పాలిసెట్ కు దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులకు ప్రభుత్వ పాలిటెక్నిక్ ధర్మ వరం నందు అనుభవ జ్ఞులైన అధ్యాపకులచే ఉచిత శిక్షణ ఇవ్వబడునని, శిక్షణ కాలంలో స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా అందజేయ బడుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## పశువుల నీటి తొట్టిల నిర్మాణాలకు భూమి పూజ



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రతి పంచాయితీ కేంద్రంలో పశువుల త్రాగునీటి తొట్టి నిర్మాణాలు చేపట్టడంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మంగళవారం భూమి పూజ చేశారు. పుట్టపర్తి మండల పరిధిలోని కప్పల బండ గ్రామంలో పశువుల తాగునీటి తొట్టి నిర్మాణానికి భూమి పూజ చేశారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని మూగజీవాలకుదాహార్తి నీ తీర్చడానికై తాగునీటి సౌలభ్యం కొరకై వీటి నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. దీనికి గ్రామస్తులంతా సహకరించాలని ఇది ఒక మంచి కార్యక్రమని తెలిపారు. ఈ నిర్మాణ పనులను 15 రోజులు లోపు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులకు తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా 1362 నీటి తోట్టీ లను మంజూరు చేశారని వాటిని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఏడి విజయేంద్ర ప్రసాద్, వెటర్నరీ ఏడి సుభదాస్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకలకు ఎస్పీని ఆహ్వానించిన కమిటీ సభ్యులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం కరావులపల్లి గ్రామ సమీపంలో వెలసిన శివుడు,ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించే శ్రీరామ నవమి వేడుకలకు రావాలని జిల్లా ఎస్పీ రత్నాను దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం పుట్టపర్తి లోని ఎస్పి నివాసం వద్ద ఆమెను కలిసి ఆహ్వానించారు. ఈనెల ఆరవ తేదీన గ్రామంలో శివుడు, ఆంజనేయస్వామి దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణోత్సవం ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహిస్తున్నామని గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఎస్పీనివారు కోరారు. ఈ సందర్భంగా ఎస్పీని కలిసిన వారిలో ఆలయ నిర్వాహకులు సునీత శంకర్ లాల్ నాయక్, గోరంట్ల జడ్పిటిసి పాలే జయ రామ్ నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ ఏడి శ్రీరామ్ నాయక్ పుట్టగుండ్లపల్లి వెంకట శివారెడ్డి, ఎర్రామ్జీ శ్రీనివాస్ నాయక్, రాజేష్ నాయక్, వి రామస్వామి నాయక్, కరావులపల్లి తండావాసులు ఉన్నారు .

## మొదటి రోజు 94శాతం పింఛన్ల పంపిణి - ఎంపీడీవో

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను అనంతపురము రూరల్, అర్బన్ గ్రామ పంచాయితీలో మొదటి రోజు ఏప్రిల్ 1 మంగళవారం 94శాతం సచివాలయ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పంపిణి చేసినట్లు ఎంపీడీవో దివాకర్ తెలియజేశారు. ఉదయం నుంచే పింఛన్‌దారుల ఇళ్ల వద్దకే పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు వెళ్లి పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు అందచేశారని, మండల వ్యాప్తంగా 17,542 మంది పింఛన్‌దారులు ఉండగా, మొదటి రోజు 16,548 మందికి రూ.7.34 కోట్లు పంపిణి చేశారని, మిగిలిన 994 మందికి నేడు,రేపు పింఛన్‌దారులకు పింఛన్ సొమ్ము పంపిణి చేస్తామని ఎంపీడీవో తెలిపారు.

## విద్యార్థిని చెయ్యి విరిగేలా కట్టెతో దాడి చేసిన ప్రిన్సిపల్‌ను అరెస్ట్ చేయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆత్మకూరు జెడ్పి హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న అమాయక గిరిజన విద్యార్థిని శ్రావణి చేయి విరిగేలా కట్టెతో దాడి చేసిన ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్ పై తక్షణమే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని ఇటుకలపల్లి సిఐ హేమంత్ కుమార్‌కు జిల్లా గిరిజన సంఘం నాయకులు శివశంకర్ నాయక్ ,మల్లికార్జున నాయక్‌లు మంగళవారం వినతిపత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ఎదురుగానే ఒక ఆడపిల్ల అని కూడా చూడకుండా హెడ్మాస్టర్ ఇష్టానుసారంగా కట్టెతో అమ్మాయిపై చేయి చేసుకోవడం వల్ల ఆ విద్యార్థిని చేయి విరిగి నేడు పరీక్ష కూడా రాయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థిని భవిష్యత్‌తో ఆడుకున్న ప్రిన్సిపల్‌పై చైల్డ్ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ నాయక్, రాజా నాయక్ ధనుంజయ నాయక్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ




తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మొగిలి చెట్ల తండాకు చెందిన రవీంద్ర నాయక్ అనారోగ్యం తో పలు ఆసుపత్రు లకు వైద్య చికిత్సలు కోసం ఖర్చు చేయడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కందికుంట స్పందించి సీఎం సహాయక నిధి కింద మంజూరైన రూ. 1, 15 820 మంజూరు చేయించగా.. ఆ చెక్కును మంగళ వారం కదిరి ఎమ్మెల్యే కార్యాలయం నందు సదరు బాధిత రవీంద్ర నాయక్ కు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు, గేమ్ నాయక్ తాండ పంచాయతీ సర్పంచ్ కాంతమ్మ, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు నాయక్, జయ కుమార్ నాయక్ రమేష్ నాయక్ ఆదినారాయణ, మాజీ సర్పంచ్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతుల మహోత్సవం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం నందు ముద్దిరెడ్డిపల్లిలో శ్రీ చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతుల మహోత్సవం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి నుండి భక్తులు తలపై అమ్మవారి ప్రతిమతో కూడిన జ్వాల జ్యోతులు పెట్టుకుని నృత్యాలు చేస్తూ ముదిరెడ్డిపల్లి నందు ఊరేగింపు చేశారు. ఈ మహోత్సవంలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ ముద్దిరెద్ది పల్లి వాసులు తమ పూర్వీకులు సనాతన ధర్మమును ఆచరిస్తూ 500 సంవత్సరాల నుండి శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవంను కొనసాగిస్తున్నారని అత్యంత కన్నుల పండుగ నృత్య ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకర్షిస్తుందని అమ్మవారి పట్ల విశ్వాసంతో వందలాదిగా భక్తులు పాల్గొడం సంతోషాదాయకం అన్నారు. పుర ప్రజలకు శ్రీ చౌడేశ్వరి దేవి కృపా కటాక్షం, చల్లని దీవెనలు ఉండాలని, అందరికీ ఆయు ఆరోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు.



ఈ కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరి ఆలయ ధర్మకర్త బండారు బాలాజీ, అధ్యక్షులు నాగరాజు, కౌన్సిలర్లు మహాలక్ష్మి, భారతి, టీడీపి నాయకులు పామిశెట్టి శేఖర్, పల్లా లక్ష్మి కుమార్, నాగేంద్ర హరీష్, వెంకటస్వామి, డిసి రఘునాథ్, మంచాల మారుతి పల్లా చంద్ర, ముదిరెడ్డిపల్లి భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి పాంచజన్య విద్యార్థిని

**హిందూపురం మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల శ్రమ, విద్యార్థుల కఠోర దీక్ష విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పాంచ జన్య బ్రిలియంట్స్ పాఠశాలకు మంచి గుర్తింపు లభించిందని పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు పాంచ జన్య శ్రీనివాసులు అన్నారు. ఇటీవల నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలియాన్స్ ఇండియా (ఎన్ ఐఎస్ఎ) జాతీయస్థాయిబో 3వ తరగతి నుంచి 9వ తరగతి వరక ఎన్ఏది-2024 పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షల్లో పాంచజన్య పాఠశాలకు చెందిన 3వ తరగతి విద్యార్థి అలీషా అంజూం జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించింది. ఈ విషయంపై మంగళవారం పాఠశాలలో పాఠశాల యాజమాన్యం విలేకరుల స మావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు సాంచజన్య (శ్రీనివాసులు, సె కటరీ నందకుమార్ లు మాట్లాడుతు నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలియాన్స్ ఇండియా వారు జాతీయస్థాయిలో ఎన్ఏఏది 2024. పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షల్లో జాతీయ స్థాయిలో లక్షలాది మంది ఆయా తరగతుల వారిగా పోటీపడ్డారు. ఇందులో పాంచ జన్య పాఠశాల తరఫున 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు దాదాపు 500 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలు విమర్శనా త్మక ఆలోచన, సృజనాత్మక ఆలోచన, తార్కిక తార్కికం, సమస్య పరిష్కారం, బహుళ మేధస్సు అంశాలపై నిర్వహించారు. పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థుల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో తమ పాఠశాల




విద్యార్థులు నుంచి ర్యాంకులు సాధించారు. ఇందులో 3వ తరగతిలో జాతీయ స్థాయిలో అలీషా అంజూం మొదటి స్థానం సాధించింది. దీంతో పాటు రాష్ట్ర స్థాయిలో సైతం ప్రథమ, ద్వియ, తక్శ్మీతీయ స్థానాలతో పాటు మరో 20 మంది విద్యార్థులు వివిధ ర్యాంకులను సాధించారని వివరించారు. ఇదే సందర్భంగా జాతీ య స్థాయిలో ప్రధాన ర్యాంకు సాధించిన విద్యార్ధి అలీసా అంజూలను శ్రీనివాసులతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సమావేశంలో పాఠశాల హెచ్ఎం గాయత్రి, ఏఓ భాస్కర్, సూపరిటెండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తో పాటు ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని తల్లి దండ్రులు ఆఫ్రోజ్ బాను, ఇనాయత్ భాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పౌరాణిక నాటక ప్రదర్శనకు పరిటాల మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ. 50,000 అందజేత



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆత్మకూరు మండల పరిధిలోని తోపుదుర్తి గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించిన పౌరాణిక నాటకం ప్రదర్శనకు పరిటాల రవీంద్ర మెమోరి యల్ ట్రస్ట్ ద్వారా రూ. 50వేల నగదును టిడిపి సీనియర్ నాయకులు బాలాజీ గ్రామస్తులకు అందజేశారు. అదేవిధంగా నాటక ప్రదర్శనలో కళాకారుల అందరికీ రూ.50,000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా పోతులప్ప స్వామిని సీనియర్ నాయకులు బాలాజీ, మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలో లింగమయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విందులో వారు పాల్గొన్నారు.

## నీటితొట్టె నిర్మాణానికి భూమిపూజ



తనకల్లు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మంగదిన్నెపల్లి లో మంగళవారం గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల తాగు నీటి తొట్టె ఏర్పాటు కొరకు మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, ఎంపీడీవో పూల రెడ్డప్ప భూమి పూజ చేశారు. మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో పశువులకు నీటి తొట్టె వల్ల నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో ఏపీఓ మరియమ్మ , వెటర్నరీ డాక్టర్ హరినాథరెడ్డి, జేఈ శ్రీనివారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ జనార్ధన్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శాంతిభద్రత ల పరిరక్షణ, ట్రాఫిక్ నియత్రణకు పోలీసులు విజువల్ పోలీసింగ్

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. మంగళవారం సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. రోడ్లపై ఆకతాయిలు మహిళల పట్ల ఎవరైనా యూటీజింగ్ , చేసేవారిపై ప్రత్యేక దృష్టిసారించారు .ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు



## నీటి తొట్టి నిర్మాణాలకు భూమిపూజ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో పశు,పక్షాదుల దాహం తీర్చడానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తోందని ఎంపీడీఓ భాస్కర్ తెలియ జేశారు. ఏపీఓ శ్రీదేవి,ఉపాధిహామీ సిబ్బంది, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నీటి తొట్టి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ వేసవిలో పశువులు, పక్షుల ప్రాణాలను రక్షించుకోవడానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నీటి తొట్లను ఏర్పాటు చేసి నీటి వసతి కల్పించడానికి రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ లీలారాణి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ యం. ఆదినారాయణ,సీనియర్ నాయకులు సీ.వెంకటేష్, ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ,స్కూల్ కమిటీ చైర్మన్ బోయే సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ కాయల మహేష్ యాదవ్, సురేష్ యాదవ్,మాసూల చంద్రమోహన్ , జడేజా, రాజబాబు,శివశంకర్ యాదవ్ , బోయ వీరాంజి,వడ్డే అంజి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో మండల పూజ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్.: మండల పరిధిలోని గుంజేపల్లి శివారులో గల కన్యకల గొందిలో నూతనంగా నిర్మించిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి దేవాలయంలో మంగ ళవారం వేద పండి తుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో మండల పూజ, హెూ మాలు కార్యక్రమాలు నిర్వహించారు. నూతన దేవాలయం నిర్మాణం, స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠ నిర్మించి 45 రోజులైన సంద ర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో మండల పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారు జాము నుండి గోపూజ, గంగపూజ, గణపతి పూజ, పుణ్యాహ వాచనము, నవగ్రహ పూజ, క్షీరాభిషేకం, కలశా భిషేకం తోపాటు ప్రత్యేక హెూమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అత్యంత భక్తిశ్రద్ధలతో పేద పండితుల ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ పూజా కార్యక్రమానికి స్థానికులతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో తిలకించారు.

## తక్షణమే హంద్రీనీవా కాలువ గండిని పూడ్చండి



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : హంద్రీనీవా సుజల స్రవంతి కాలువకు సోమందేపల్లిలో పడిన గండిని తక్షణమే పూడ్చాలని జిల్లా కలెక్టర్ కి నీటి పారుదల శాఖాధికారులను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖామంత్రి ఎస్ సవితమ్మ ఆదేశించారు. ఉదయం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ తెగిపోయింది. విషయం తెలుసుకున్న మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ తో హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. తక్షణమే కాలువ గండి పూడ్చి రైతుల పంట పొలాల్లోకి నీరు పోకుండా అడ్డుకోవాలని పంట నష్టం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## నాటుసారా నివారణకు చర్యలు చేపట్టండి

### - ఎక్సైజ్ డిపి ఈవో గోవింద నాయక్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : నాటు సారా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పుట్టపర్తి డిపి ఈవో గోవింద నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు ఫైలను కూడా వారు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నవోదయ 2.0 లో మొదటి దశ పూర్తి కావడం జరిగిందని, రెండవ దశ లో కేసులు బనాయించడం, నాటు సారా లేకుండా పూర్తి దశలో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఎక్కడి నుండి కూడా ఫిర్యాదులు అందితే హుటాహుటిన సమస్యను పరిష్కరించి కేసులను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిటిఎఫ్ హరికృష్ణ, ఎక్సైజ్ సీఐ చంద్రమణి, ఎక్సైజ్ ఎస్ఐలు నాగరాజు, చాంద్ బాషా సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి జ్యోతి సేవలో జెడ్పిటిసి డిసి బ్రదర్స్



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : ఎంతో ప్రసిద్ధిగాంచిన సోమందేపల్లి చౌడేశ్వరి అమ్మవారి జ్యోతులు మంగళవారం తెల్లవారు జామున ఘనంగా జరిగాయి. ఇందులో భాగం గా మాస్టర్ వీవర్ డి సి వెంకటేష్ తనయులు జెడ్పిటిసి డిసి అశోక్, డిసి మారుతి అమ్మవారి జ్యోతినీ మోసారు. తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారి జ్యోతి మోస్తు, జ్యోతి సంఘ సభ్యులతో అమ్మవారి సన్నిధిలో కొలువు తీరారు. డిసి బ్రదర్ మండల ప్రజలందరూ బాగుండాలని అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు.

# లైనింగ్ పనులతో భూగర్భ జలాలు తగ్గిపోతాయి..

### - రైతు సంఘం నాయకులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రస్తుతం హంద్రీనీవా కాలువ నిర్మాణంలో చేపట్టిన లైనింగ్ పను ల వలన భూగర్భ జలాలు తగ్గి స్థానిక రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, లైనింగ్ పనులు చేపట్టాక కాలువ వెడల్పు చేసిన రైతాంగానికి ఉపయోగంగా ఉంటుందని సత్య సాయి జిల్లా రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిధిలోని మల్లమ్మ కొట్టాల సమీపాన జరుగుతున్న హంద్రీ నీవా కాలువ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీ నీవా కాలువ లైనింగ్ పనుల కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోతాయని వ్యవసాయ బోర్లు ఎండిపోయి దెబ్బతిని ప్రమాదం ఉంద న్నారు. చివరి ఆయ కట్టు వరకు నీటిని చేర్చాలన్న ఆలోచ నతో ప్రభుత్వం హంద్రీ నీవా కాలువకు లైనింగ్ పనులు చేపట్టారని తద్వారా కాలువ నీరు పైపులో పోసిన నీటిలా ముందుకు ప్రవేశి స్తాయని ఎక్కడికక్కడ భూమిలోకి నీరు ఇంకొక పోవడంతో చుట్టు పక్కల గల వ్యవసాయ బోరులు, కుంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని చెరువులకు, మండల పరిధిలోని యోగ వేమన రిజర్వాయర్ కు హంద్రీనీవా నీటిని తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా రైతు సంఘం అధ్య క్షులు హరి, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జంగాల పెద్దన్న, సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, పోతులయ్య, పక్కి రప్ప, సుధాకర్ రెడ్డి, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి ఆశయాలను కొనసాగిస్తాను..

### - బోయ సంఘం యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులుగా జంబో శ్రీనివాసులు



రామగిరి మేజర్ న్యూస్ : మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా నన్ను నియమించిన ఆంధ్రప్రదేశ్ మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని నూతనంగా ఎన్నికైన జంబో శ్రీనివాసులు పేర్కొన్నారు. జంబో శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ పదవిని పదవిగా కాకుండా ఘనమైన బాధ్యతగా భావించి జాతి చైతన్యం కృషికి శ్రమిస్తానని, జాతిని విజయబావుటాగా విశ్వంలో ఎగురవేస్తానని, మహర్షి వాల్మీకి ఆశయాలను కొనసాగిస్తూ జాతి ఖ్యాతిని నలుమూలల్లా చాటుతానని ఆత్మసాక్షిగా ప్రతి వాల్మీకి బిడ్డకి మాటిస్తున్నాను, అదేవిధంగా ప్రతి గ్రామంలో కూడా వాల్మీక యూత్ చురుగ్గా ఉండి మన జాతి లక్ష్యం అయినటువంటి ఎస్టీ సాధన కోసం పోరాడాలి అని కోరుకుంటున్నాను ఎస్టీ హెూదా సాధించేంతవరకు ఉద్యమాలు చేస్తూనే ఉంటాము నాపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్క వాల్మీకి బిడ్డకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కూడా యువతను ఉత్తేజ పరిచే ప్రతి గ్రామంలో కూడా నియోజ వర్గాలు వారిగా కమిటీలు ఏర్పాటు చేస్తాం మరియు వాల్మీకి బిడ్డలను అన్ని రంగాలలో ముందుండేలా జాతి ఎస్టీ సాధన కోసం మా వంతు కృషితో పోరాడుతూనే ఉంటామని తెలియజేస్తున్నాను వాల్మీకులకు ఎక్కడ నష్టం వాటిల్లిన మా వంతు మేము కృషిచేసి సమస్య పరిష్కారం చేస్తాం అని మా లక్ష్యం ఎస్టీ సాధన కోసం జాతి బిడ్డలతో మమేకమై పోరాడుతూనే ఉంటాం అని తెలియజేశారు.

# పాపిరెడ్డిపల్లిలో జరిగిన హత్య కేసు నిందితుల అరెస్టు : డిఎస్పి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం డివిజన్ పరిధిలోని రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామంలో మార్చి 30వ తేదీ జరిగిన ఘర్షణలో మజ్జిగ లింగప్ప మృతి చెందిన కేసును రామగిరి పోలీసులు ఒక్క రోజులోనే చేదించారు. ఈ సందర్భంగా డిఎస్పి హేమంత్ కుమార్ ధర్మవరం పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో హత్య కేసు చేదించిన వివరాలను వారు వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్చి 30వ తేదీన జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడిన మజ్జిగ లింగన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని తెలిపారు. ఫిర్యాదు దారుని కుమారుడు మనోహర్ తన అత్త ఇంటికి వెళుతుండగా నిందితులు ఆదర్శ్ అతని అనుచరులు అతడిని అభ్యంతరంగా హేళన చేయడం జరిగిందని, ఈ విషయం ఫిర్యాదుదారునికి మొబైల్ ద్వారా తెలియడంతో ఆమె భర్త మజ్జిగ లింగన్న (వయసు 55 సంవత్సరాలు తండ్రి లేట్ మల్లప్ప) నిందితులను తన ఇంటి ముందు కూర్చొని ప్రశ్నించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆదర్శ్, నాయుడు వారి ఇంటికి వచ్చి మజ్జిగ లింగన్నను కట్టెలతో తలపై తీవ్రంగా కొట్టడం జరిగిందన్నారు. ఫలితంగా అతనికి తీవ్ర రక్త గాయాలు కావడం జరిగిందన్నారు. గాయపడిన మజ్జిగ లింగన్నను హుటా హుటిన అనంతపురంలోని కిమ్స్ ఆసుపత్రిలో తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మరణించడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై మృతుని భార్య ఫిర్యాదు మేరకు రామగిరి ఎస్సై మర్డర్ కేసుగా నమోదు చేసి దర్యాప్తును చేయడం జరిగిందన్నారు. ఈ హత్య కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు రామగిరి ఎస్సై శ్రీధర్ నేతృత్వంలో డిఎస్పి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తం మీద ఈ బృందాలు శ్రమించి నిందితులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అరెస్టు అయిన వారిలో ధర్మవరపు ఆదర్శ్ రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామం, ధర్మవరపు మనోజ్ రామగిరి మండలం పాపిరెడ్డి గ్రామం అని తెలిపారు. ఈ నిందితులను మంగళవారం ఉదయం 9గంటల సమయంలో రామగిరి గ్రామ శివారులోని కరెంట్ ఆఫీస్ వద్ద అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసును విజయవంతంగా సాధించడంలో కీలకంగా వ్యవహరించిన రామగిరి సీఐ శ్రీధర్ వారి పోలీస్ సిబ్బందిని ధర్మవరం డిఎస్పి హేమంత్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ విభాగం న్యాయంగా నిష్పక్షపాతంగా పనిచేసే నిందితులను అరెస్టు చేయడంలో నిరంతరం కృషి చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి సీఐ శ్రీధర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్ ఇనయతుల్లా కి, కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ నియోజక వర్గం కో ఆర్డినేటర్ యంఇ కిఫాయతుల్లా కి స్థానిక పట్టణానికి చెందిన హాజి అమనుల్లా ఖాన్ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇనాయతుల్లా కీ మిఠాయిలు, డ్రై ఫ్రూట్ లు అందించి పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ పర్వదినం జరుపుకొన్న సందర్భంగా హాజీ అమనుల్లా ఖాన్ శు భాకాంక్షలు తెలియజేశన్నారు. ఆయనతో పాటు డిసిసి అధ్యక్షులకు శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఫోన్ ల ద్వారా, వాట్స్ ఆప్ మెసేజ్ ల ద్వారా మరియు స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## హుల్లెకెరలో మారమ్మ దేవత జాతర



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఉల్లెకెర గ్రామంలో వెలసిన మారమ్మ దేవత జాతరను ఈనెల 6, 7, 8 తేదీలలో మూడు రోజులపాటు మారమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు అర్చకుడు నాగరాజు తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ ఎం. దేవరాజు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు దేవరాజు భూతరాజులు తెలిపారు. 15 వ వార్షికోత్సవంలో భాగంగా కొగ్గెనరు గుడి కట్టు భక్తులు గ్రామస్తులు ఎమ్మే నవర అన్నద మ్ములు మారమ్మ దేవత జలధి ఉత్సవాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 6వ తేదీ ఆదివారం మారమ్మ దేవత , కరియమ్మ దేవతలకు మహా మంగళహారతి,జలది ఉత్సవ కార్యక్రమం,7వ తేదీ సోమవారం తెల్లవారుజామున మారమ్మ , కరియమ్మ దేవతలకు గంగా స్నాన పూజ, అగ్నిగుండం, గర్భగుడి ప్రవేశం, 101 నైవేద్యాలు, కళస స్థాపన, మధ్యాహ్నం మారమ్మ దేవత బ్రహ్మ రథోత్సవం,రాత్రి పూల పల్లకి రథోత్సవం, కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. 8వ తేదీ మంగళవారం 8 గంటలకు అమ్మవారికి తలనీలాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారమ్మ దేవత జాతరకు చుట్టుప్రక్కల గ్రామస్తులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు, ఆశీర్వాదం పొందాలని గ్రామస్తులు కోరారు.

## వారపు సంత నిధులతో పంచాయతీ అభివృద్ధి..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : వారపు సంత నిధుల తో పంచాయతీ అభివృద్ధికి లబ్ధి చేకూ రుతుందని సర్పంచ్ గోవిందు తెలిపారు. మంగళవారం సర్పంచ్ అధ్యక్షతన వేలం పాట స్థానిక సచివాలయం లో నిర్వహించడం జరిగింది. సచి వాలయంలో జరిగిన వేలంపాటలో ఆకు తోటపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రూ. 3,64,000కు వారపు సంత దక్కించు చుకున్నారు. అదే విధంగా లోడు, అన్లోడింగ్, వేలం పాటలో మరో వ్యక్తి రూ. 1,82,000కు వేలంపాటలో దక్కిం చుకున్నారు. ఈ నిధు లతో పంచాయతీ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని, ఎంపీడీవో రాబర్ విల్సన్, ఈఓఆర్డి, కేశవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది, పోలీసులు ఉన్నారు.

## నేడు ఓడిసిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - హాజరుకానున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధిష్ఠానం ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాల్లో ప్రతి బుధవారం ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా నేడు మండల కేంద్రంలోని వెంకట సాయి ఐటిఐ కళాశాల ఆవరణంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి టిడిపి నాయకులు తెలిపారు. ఓడిసి తో పాటు నల్లమడకూరు మండలాల పరిధిలోని ప్రజలు సైతం తమ సమస్యలపై ఎమ్మెల్యే, మాజీ మంత్రి దృష్టికి తీసుకురావచ్చని తెలియజేశారు. కార్యక్రమానికి మండలాల స్థాయి అధికారుల సైతం హాజరుకానున్నరని ప్రజలు ప్రజా గ్రీవెన్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర పట్టణంలో 17వ వార్డు పెన్షన్ల లబ్ధిదారు లకు ఉదయం ఆరు గంటలకే వారి వారి ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేసిన టిడిపి జనసేన నాయకులు. అనంతరం జనసేన పార్టీ మండల అధ్య క్షులు టీఎ.శివాజీ,మాట్లాడుతు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలే దేవుళ్ళుగా భావించి కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు శివాజీ,తో పాటు జన సైనికులు,తెదేపా నాయకులు, సంతోష్, అంజి, సచివాలయ సిబ్బంది మల్లికార్జున,రవి, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడికి సన్మానం



నల్లమాడ, మేజర్ న్యూస్ : కదిరి న్యాయవాదుల సంఘం బార్ అసోసి యేషన్ ఎన్నికలలో నల్లమాడ మండలం గూడమేకలపల్లి గ్రామానికి చెందిన కాయల రమేష్ నాయుడు ఉపాధ్య క్షులుగా ఎన్నిక య్యారు. మంగళవారం మండలం లోని దొన్ని కోట గ్రామపంచాయతీ పరిధిలోని పాల ఏకిలా సంఘం నాయ కులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి పూలమాలలు, దుశ్శాలువతో రమేష్ నాయుడును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఆ సంఘం నాయ కులు వైసీ గంగులప్ప నాయుడు, రాగినేని నాగరాజు నాయుడు, గంగి నాయుడు, శివన్న నాయుడు, సిద్ధార్థ ,శ్రీనివాసులు, రాజశేఖర్, అనంతప్ప, శ్రీరాములు, చిన్న రాము, లక్ష్మయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగానే వారు మాట్లాడుతూ రమేష్ నాయుడు రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొంది ఉన్న త స్థానానికి ఎదగాలని ఆకాం క్షించారు.

# మండే ఎండలతో జాగ్రత్త

### - వడదెబ్బపై అవగాహన కల్పించిన మలేరియా సబ్ యూనిట్ అధికారి



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఎండలు ఎక్కువగా పెరగడం వల్ల కలిగే వడదెబ్బ వివిధ ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చునని , లక్షణాలను త్వరగా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల సురక్షితంగా ఉండవచ్చునని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ అన్నారు. రాయదుర్గం పట్టణంలోని అర్బన్ పరిధి 17 వ వార్డు, కేరమ్మ కట్ట కాలనీ పరిధిలోని ప్రజలకు వడదెబ్బ పై అవగాహన మరియు సీ డి, ఎన్ సీ డి సర్వే నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదవులు పొడిగా ఉండటం, నోరు జిగురుగా ఉండటం అధిక దప్పిక, బలహీనత, తల తిరుగుట వికారం, వాంతులు, చిన్న కురుపులు, కండరాల నొప్పులు, ముక్కు నుండి రక్తం కారుట వంటి తేలికపాటి లక్షణాలు ఉంటే చల్లటి ప్రదేశానికి చేర్చి ఇంట్లోనే కొబ్బరి నీళ్లు , ఎక్కువ ద్రవపానీయాలు తీసుకోవాలని , మగతగా ఉండటం , మూర్ఛ, కోమా , రెండు గంటలు పైగా 104 డిగ్రీల శరీర ఉష్ణోగ్రత ఉండటం, 8 గంటలకు పైగా మూత్రం రాకపోవడం వంటి తీవ్రమైన లక్షణాలు ఉన్నపుడు చల్లటి ప్రదేశము నకు చేర్చి , చల్లటి నీటి తో స్నానం లేక మెడ ,సంకలు , గజ్జల్లో ఐస్ వాటర్ టవల్ ను ఉంచాలని తెలియజేశారు. ఎటువంటి మార్పు లేకుంటే సమీప ఆసుపత్రికి చేర్చాలని సూచించారు. ఎండ కాలములో బయటికి వెళ్ళినప్పుడు టోపీ,తెల్లటి దుస్తులు ధరించాలని, ప్రతి రోజు 5 లీటర్ల నీటిని తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ ప్రమీల ,ఆశా కార్యకర్త పద్మ , కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

### - కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర



మడకశిర, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు స్థానిక పట్టణం లోని మారుతీ నగర్ , బెల్దర్ కాలనీ , నాగన్న కుంట , సిసి బండలలో మంగళవారం 17వ వార్డు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర , సచివాలయ అధికారులు గిరి , విఆర్వో కవిత , మెప్మా ఆర్ పి లు శకుంత లమ్మ, అఖిలమ్మ , నాయకులు కాపు రామాంజి నేయులు ఆధ్వర్యంలో ,ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు నగదును అందజేశారు . ఈ సందర్భంగా 17వ వార్డు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర మాట్లాడుతూ:-అవ్వాతాతల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.. సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారమే ఇంటి వద్దకే వెళ్లి ఇస్తున్నట్లు ఆమె తెలిపారు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ఏకైక నాయకుడు చంద్రబాబు అనివారు కొనియాడారు ,కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటోందని,. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆమె తెలిపారు.

## ఆటో అదుపు తప్పి డ్రైవర్‌కు గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : దండువారి పల్లి వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడి ఆటో డ్రైవర్ శివశంకర్ కు గాయాలయ్యాయి. దుర్గం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ తన ఆటోలో సోమలదొడ్డి గ్రామానికి వెళ్లి తిరిగి దుర్గం కు వెళ్తున్న సమయంలో ధన్నవారిపల్లి వద్ద ఆటో అదుపుతప్పి అతని మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన తనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి 108 సహాయంతో తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ గంగాదేవి రాజీనామా



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి మున్సిపల్ వైస్ చైర్మన్ గంగాదేవి మంగళవారం వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేసి ఆ పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కు అందజే శారు. అనివార్య కారణాలతో రాజీనామా చేస్తున్న ట్లు వైస్ చైర్మన్ పేర్కొన్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో వైస్ చైర్మన్‌గా గంగాదేవిని ఎన్నుకోవడం జరిగింది. అయితే వైస్ చైర్మన్ పదవికి గంగాదేవి రాజీనామా చేయడంతో కదిరి పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పిచ్చిలి శంకర్ పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు నిరంతరం నైట్ పెట్రోలింగ్..

### - ఎస్ఐ విజయ్ కుమార్



శింగనమల,మేజర్ న్యూస్ : నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించేందుకు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల మండల వ్యాప్తంగా సీఐ కౌల్లయ్య,ఎస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది రాత్రి వేళల్లో గస్తీ విధులు పటిష్ఠంగా చేపడుతున్నారు. రాత్రి వేళ మరింత అప్రమత్తతో గస్తీ విధులు, పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. బీట్ తనిఖీ సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు,గొడవలు జరగకుండా, కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై మరియు మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కరువు మండలాలు ప్రకటించడంలో జిల్లాకు తీవ్ర అన్యాయం



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించడంలో శ్రీ సత్యసాయి జిల్లా రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అడపాల వేమ నారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సత్యసాయి జిల్లాలోని 32 మండలాలలో రెండు మండలాలు మాత్రమే కరువు ప్రాంతాలుగా ప్రకటించి 30 మండలాల రైతాంగాన్ని నిరాశ గురి చేసిందన్నారు. 2024-25 రబీ సీజన్ పంట కాలంలో కరువు బృందం పర్యటనల్లో పంట నష్టాలను గుర్తించడంలో శాస్త్రీయత లోపించిందని వాస్తవికతకు దూరంగా అంచనాలను రూపొందించి జిల్లా రైతాంగానికి ద్రోహం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. రైతు భరోసా ,అన్నదాత సుఖీభవ వంటి పథకాలకు ఇంత వరకు రైతుల ఖాతాలో జమ చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం సత్యసాయి జిల్లాలోని 32 మండలాలను కరువు ప్రాంతా లుగా ప్రకటించి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లావ్యాప్తంగా పశుగ్రాస కేంద్రాలు నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలన్నారు. కరువు మండలాలపై ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రైతాంగాన్ని సమీకరించి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని జిల్లా రైతు సంఘం తరపున హెచ్చరిస్తున్నామన్నారు.

# ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునీకరణకు మరింత చర్యలు చేపడతాం

## – గుంతకల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విల్సన్ బాబు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునీకరణకు మరిన్ని చర్యలు చేపడతామని గుంతకల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విల్సన్ బాబులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం రైల్వే స్టేషన్ స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైల్వే నిర్మాణ పనులను ప్లాట్ఫారము, విశ్రాంతి గది, బుకింగ్ కౌంటర్, తదితర వాటిని కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్లాట్ఫారం వద్ద డ్రైనేజ్ నీరు బయటకు వస్తున్నాడంతో ప్రయాణికులు దుర్వాసన భరించలేకపోతున్నారని రైల్వే డివిజన్ కమిటీ సభ్యులు భీమనేని ప్రసాద్ నాయుడు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన అధికారులు ధర్మవరం రైల్వే స్టేషన్ లో అన్ని సమస్యలను తప్పక పరిష్కరిస్తామని వారు స్పష్టం చేశారు. ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునికరణ కోసం 7.50 కోట్లకు గాను పేస్-1 కింద రూ. 3.50 కోట్లు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. రైల్వే స్టేషన్ లో జి ఆర్ పి ఆర్ పి ఎఫ్ భవనాలు చాలా పాతవి కావడంతో వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించడానికి నిధులు కూడా మంజూరు కావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే టెండర్లను పిలిచి నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. రైల్వే ఆసుపత్రి నిర్మించడానికి విశేష కృషి చేస్తున్నామని, విశ్రాంతి గదిలో ,ప్రతి ప్లాట్ఫారం వద్ద గల మరుగుదొడ్లు ఏర్పాటు చేయడానికి కూడా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

అదేవిధంగా రైల్వేటేషన్ నుంచి పుట్టపర్తి వెళ్లడానికి మరిన్ని బస్సులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గుడ్ సెట్ కొట్టాల వైపు నుంచి వచ్చే ప్రయాణికుల కోసం బుకింగ్ కౌంటర్ ను ఏర్పాటు చేయడం కూడా జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరాల కిందట గల కట్టడాలను మొత్తం తొలగించడం జరుగుతుందని 2.5 లక్షల రూపాయలతో కెపాసిటీ ట్యాంకులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ చల్లా నరసింహ నాయుడు కమర్షియల్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, సీనియర్ సెక్షన్ సివిల్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ బాబూజీ రావు, ధర్మవరం స్టేషన్ వినియోగదారుల సలహా కమిటీ సభ్యుడు కాశీ విశ్వనాథ్, వంకదారి నాగరాజు, కోటి వెంకటేశులు, భీమనేని ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# వైభవంగా చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవం

## – దర్శించుకున్న మంత్రి సవితమ్మ



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తోగట వీర క్షత్రియ ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం తెల్లవారుజాము నుండి ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య జ్యోతి కమిటీ సభ్యులు తొగట వీర క్షత్రియ కులస్తులు పెద్ద ఎత్తున హాజరై పంచమ జ్యోతుల మహోత్సవాన్ని ప్రత్యేక అలంకరణలతో జ్యోతులను నెత్తిన మోసుకొని నాట్యాలు, నృత్యాలు చేసుకుంటూ భజన బృందంతో భక్తాదల నుండి ప్రత్యేక పూజలు స్వీకరిస్తూ అమ్మవారి జ్యోతుల మహోత్సవం కన్నుల పండుగగా జన సందోహం మధ్య జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ జౌళి చేనేత శాఖామంత్రి సవితమ్మ హాజరయ్యారు. జ్యోతి మహోత్సవాన్ని దర్శించుకుని రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా సురక్షంగా ఉండాలని అమ్మవారి ఆశీస్సులు అందరికీ దక్కాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తమకు ఎంత ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. ఆలయంలో చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పురవీధుల గుండా అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపుతో జ్యోతుల మహోత్సవ దర్శన భాగ్యం భక్తాదులందరికీ కలగజేస్తూ ఊరేగింపుగా ముందుకు సాగింది. గ్రామంలో పెద్ద ఎత్తున పురవీధులు జనసందడిగా మారింది భక్తాదులు తమ మొక్కులను అమ్మవారికి సమర్పిస్తూ అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. మెయిన్ బజార్ డిఎల్ రోడ్ భక్తాదులు మహిళలతో పురవీధులు కిక్కిరిసి పోయాయి.

ఈ కార్యక్రమాలలో తొగట వీర క్షత్రియ లు ఆలయ జ్యోతి కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి



# పదవ తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ

## – ప్రశాంతంగా ముగిసిన పబ్లిక్ పరీక్షలు : ఎంఈఓ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎంఈఓ నరసింహా రాజు తెలియజేశారు.పరీక్షలకు 579 విద్యార్థులు హాజరయ్యారు. నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, తహశీల్దార్ బ్రహ్మయ్య తనిఖీ చేశారని తెలిపారు.పరీక్షా కేంద్రాలను శింగనమల మండల ఎంఈఓ అధికారులులు విద్యార్థుల కోసం పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు ఏర్పాటు చేయించినట్లు తెలియజేశారు. ఎంఈఓ నరసింహారాజు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 293 మంది విద్యార్థులలో 292 మంది హాజరయ్యారని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 150 మందిలో 148 మంది విద్యార్థులు హాజరయ్యారని, కేజీబీవీ పాఠశాలలో 140 మంది విద్యార్థులలో 139 మంది హాజరైనట్లు తెలియజేశారు. నలుగురు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో గట్టి బందో బస్తు ఎర్పాటు చేసినట్లు తెలియజేశారు. పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించిన ఉపాధ్యాయ సిబ్బందికి, విద్యార్థులకు,విద్యార్థుల తల్లి,దండ్రులకు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు..

## – సమర్థవంతంగా నిర్వహించిన డీఈవో ప్రసాద్ బాబు, ఏసి గోవింద్ నాయక్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలు ప్రారంభం నుండి విద్యార్థులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. అడప దడపా ఇబ్బందులు ఎదురైనా.. అవి పునరావృతం కాకుండా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, ఏసి గోవింద్ నాయక్ లు పటిష్ట చర్యలు తీసుకున్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని కేఎస్ ఆర్ బాలికల పాఠశాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అక్కడి నుండి మానిటరింగ్ చేశారు. చివరి రోజు మంగళవారం సోషల్ స్టడీస్ పరీక్షకు రెగ్యులర్ ప్రైవేట్ మొత్తం 31,200 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 30,800 హాజరు కావడంతో 400 మంది గైర్హాజరయ్యారు. 98.72 శాతం హాజరు నమోదయింది. 135 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 32 సిట్టింగ్ స్పాట్, ఏడు ఫ్లయింగ్ స్క్వాడ్ లు మాస్ కాపీయింగ్ కు నమస్కారం లేకుండా చర్యలు తీసుకున్నట్లు డీఈఓ ప్రసాద్ బాబు తెలిపారు.

# మూగజీవుల దప్పిక తీర్చే నీటితొట్టెలకు భూమిపూజ



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఉక్కడం రంగాపురం గ్రామం , గుడిబండ మండలం ఎస్ రాయపురం గ్రామాల్లో ఇతర మండలాలకు సంబంధించి 280 నీటి తొట్టెలను నిర్మించే దిశగా ఒక్కొక్క తొట్టికి 33,220 రూపాయల వ్యయంతో ఉపాధి హామీ పథకాల్లో భాగంగా పశువుల నీటి తొట్టెలను నిర్మించడానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు భూమి పూజ చేశారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో మూగజీవుల దాహత్తిని తీర్చడానికి పలుచోట్ల నీటి తొట్టెలను నిర్మించే మహోత్తర కార్యక్రమానికి పూ నుకున్నారు.అనంతరం మడకశిర నియోజకవర్గంలోని పలుచోట్ల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో పాటు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్, లక్ష్మీనారాయణ,మద్దన కుంటప్ప,కౌన్సిలర్లు , ఇతర అనుబంధ సంఘాల నాయకులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో నిరసన..

### – జయప్రదం చేయాలని ఫ్యాప్టో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ నాయక్ పురుషోత్తం పిలుపు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల పి ఆర్ సి, ఐ ఆర్, డి ఏ, సరెండర్ లీవ్స్, సిపిఎస్ ఉపాధ్యాయుల అరియర్స్ వంటి మొండి బకాయిల సాధన కొరకు ఫ్యాప్టో ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం తలపెట్టినట్లు ఫ్యాప్టో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ నాయక్ పురుషోత్తం తెలిపారు. స్థానిక ఉపాధ్యాయ భవన్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహించ తలపెట్టిన ఈ నిరసన కార్యక్రమంలో భారీ సంఖ్యలో జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్సిలర్లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫ్యాప్టో కో చైర్మన్లు ఓబులేసు, లింగమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరల్ రమణారెడ్డి, వెంకటేష్, సెక్రటరీ వెంకటరత్నం, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస రెడ్డి, సిరాజుద్దీన్, లింగమయ్య,గోపాల్ రెడ్డి, మల్లికార్జున, శివశంకర్, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, ఎస్టియు రాష్ట్ర అదనపు కార్యదర్శి సూర్యుడు, ఏపీటీఎఫ్ 1938 పూర్వ అధ్యక్షులు రవీంద్ర, ఆప్ట శంకర్ మూర్తి, ఇతర కార్యవర్గ సభ్యులు వివిధ సంఘాల రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

## జై భీమ్ ర్యాలీ కరపత్రాలను విడుదల



పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రం నందు భారతరత్న బాబా సబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి రోజున బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో నేషనల్ హైవే వై జంక్షన్ నుండి పెనుకొండ అంబేద్కర్ విగ్రహం వరకు చేపడుతున్నా జై భీమ్ ర్యాలీ కరపత్రాలను పరిగి బిరేలింగేశ్వర స్వామ్మీ కళ్యాణ మండపంలో విడుదల చేసారు అనంతరం శివ రామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాలకు అనేక రకాలుగా సేవలు చేశారు కాబట్టి అతను జయంతి రోజున చేపడుతున్న జై భీమ్ ర్యాలీని తప్పకుండా విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మద్దిలేటి గోవిందాప్ప రామంజీ రాందాస్ నరేష్ చంద్ర గోవిందప్ప శ్రీనివాసులు బాధ్యత రామకృష్ణ శివలింగ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ దేగల లలితమ్మ,అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణి కార్యక్రమంను నిర్వహించి నట్లు తెలియజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీన ఫించన్లు అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాగరాజు, నవీన్,నాయకులు దేగల శ్రీనివాసులు, కురుబ ఓబుళపతి,ఆదిరెడ్డి, లక్ష్మయ్య,శివయ్య, నరసింహుడు ఓబులేసు,బెస్త రంగనాయకులు, దేగల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లెలో అంబరాన్ని తాకిన పండుగ సంబరాలు

### –పింఛన్లు పంపిణీతోపాటు పశువుల నీటితొట్టెల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భూమిపూజ

నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో ప్రజల సంబరాలు పల్లెల్లో అంబరాలం టాయి..మొన్న ఉగాది వేడు కలు...నిన్న రంజాన్ పర్వదినం.. నేడు ప్రభుత్వ ఆధ్వ ర్యంలో పేదల కు పింఛన్లు పంపిణీ కార్యక్రమంతో ప్రతి పల్లెలో ను పేద ప్రజల మొహాల్లో ఒక్కసారిగా పండుగ వాతావరణం నెలకొంది. మూడు రోజులు వరుస పండు గలతో జనం సంబరా ల్లో మునిగి తడిసి ముద్దయ్యారు.ఏపీలోని జనం సాహూ చంద్ర న్న అంటూ దీవెనలు అందిస్తున్నారు. మంగళవారం మండలం లోని యర్రవంక్పల్లి లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనం తరం అదే గ్రామంలో పశువుల నీటి తొట్టెల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో ముందుకు నడుస్తోందని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి మొహాల్లో చిరునవ్వులు చిందించాలే ఉద్దేశ్యంతో పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఒకవైపు ప్రజల సంక్షేమంతో పాటు గ్రామాలభివృద్ధి కూడా జరుగుతోందన్నారు.గత ఐదేళ్ల వైసిపి ప్రభు త్వంలో అవినీతి తప్పితే అభివృద్ధి చేసింది లేదన్నారు. కనీసం గుంతలు పడిన రోడ్లకు తట్టెడు మట్టి వేసిన పాపనా పోలేదన్నారు. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రాష్ట్రంలో 4500 కోట్లతో 3వేల కిమి పైగా సిసీ రోడ్లు నిర్మా ణం చేపట్టామని తెలిపారు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 35000 వేల పశువులకు గోకుల షెడ్డుల నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. మూగ జీవాల దప్పిక తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామం లో ఉపాధి హామీ పథకం ద్వారా నీటి తొట్టెల నిర్మాణం చేపట్టిందని ,ఇది ఎంతో బృహత్తరమైన కార్యక్రమం అని కొనియాడారు. వేసవిలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వానికి , ముఖ్య మంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లా డుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో ఉపాధి హామీ పథకా న్ని అవినీతిమయంగా మార్చారని మండి పడ్డారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పల్లెలో పండుగ వాతావరణం నెలకొనే విధంగా మూడు వేల కిలో మీటర్ల పైగా సిసి రోడ్ల నిర్మాణం తో పాటు గోకుల షెడ్ల నిర్మాణం నీటి తొట్టెల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఇలాంటి మం చి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మాజీ మంత్రి కోరారు. అనంతరం రెడ్డిపల్లి , నల్లసింగయ్య గారి పల్లి ఎద్దుల వారి పల్లి తండా దొన్నికోట పులగంపల్లి పంచా యతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం తో పాటు పశు నీటి తొట్టెల పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో బాధ పడుతున్న టిడిపి కార్యకర్తలను మాజీ మంత్రి తో పాటు ఎమ్మెల్యే పరామ ర్శించి వారికి ధైర్యం నింపడంతో పాటు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆజాద్ శ్రీనివాస్ రెడ్డి, ఎపిఓ సూర్యనారాయణ , స్థానిక సర్పంచులు భారతిబాయి , ప్రభాకర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ శివశంకర్, టిడిపి నాయకులు మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, ప్రసాద్ రెడ్డి, సలాం ఖాన్, బుట్టి నాగ భూషణం, నాయుడు నాయకులు కార్యక ర్తలు తదితరులు ఉన్నారు.

# మహిళా హత్య కేసులో నిందితుడి అరెస్ట్

### – హత్య కేసును ఛేధించిన పోలీసులు – అభినందించిన పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు.



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం పోలీస్ అధికారులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెనుగొండ డివిజన్ డీఎస్పీ వెంకటేశ్వర్లు మహిళ హత్యకు సంబంధించి వివరాలను వెల్లడించారు,గత సంవత్సరం నవంబర్ నెలలో మడకశిర మండలం ఉగ్రేపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో అనుమానాస్పదంగా మహిళ హత్యకు గురి అయ్యిందన్నారు. అప్పట్లో మేకల కాపర్లు గుర్తించిన మహిళ మృతదేహం సమాచారాన్ని వీఆర్ఏ ద్వారా పోలీసులకు చేరవేశారన్నారు.అందులో భాగంగా ట్రైని డిఎస్పి ఉదయ పావని, రూరల్ సీఐ రాజకుమార్, అర్బన్ సీఐ నగేష్ బాబు, లు ఉన్నత అధికారుల ఆదేశంతో, అనుమానాస్పదంగా కేసును నమోదు చేసుకొని, ధర్యాప్తును ముమ్మరంగా గాలింపు చర్యలు పోలీస్ అధికారులు చేపట్టగా మృతురాలు కర్ణాటక ప్రాంతం పావగడ తాలూకా, అర్సికెరె గ్రామానికి చెందిన ఉమాదేవి గా గుర్తించారు. మడకశిర మండలం కదిరే పల్లి గ్రామానికి చెందిన నరసింహ మూర్తితో వివాహేతర సంబంధం కలిగి ఉన్నట్లు పోలీసు అధికారులు ప్రాథమికంగా అంచన వేశారు. దీనికి తోడు మహిళా ఈ ప్రాంతానికి చెంది ఉంటుందన్న అనుమానాల కోసం గాలింపు చర్యలు పోలీసులు చేపట్టగా . మృత మహిళ ఆంధ్ర ప్రాంతానికి చెందినది కాకపోవడంతో సరిహద్దు కర్ణాటక ప్రాంతంలో ఉంటున్న పోలీసులకు సమాచారాన్ని అందించారు. ఈ నేపథ్యంలోనే మృత మహిళ నాలుగు నెలల కర్ణాటక ప్రాంతమైన అర్సికేరే ప్రాంతానికి చెందిన మహిళా గా గుర్తించిన స్థానిక పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేపట్టగా ఆ మహిళ నాలుగు నెలల క్రితం అర్సికేరే ప్రాంతంలో అదృశ్యమైనట్లు పోలీసులు గుర్తించారు.. అనంతరం కేసు దర్యాప్తులో పోలీస్అధికారులు తెలిపిన వివరాల మేరకు పోలీస్ సిబ్బందికి హతుడు అనుమానం రాకుండా చరవాణి వాడకుండా గాలి తిరుగుడు తిరుగుతున్న నిందితుడు నరసింహమూర్తిని ఎట్టకేలకు ' మంగళవారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా, ఆ విచారణలో ఉమాదేవి అనే మహిళను హత్య తానే చేసి అనుమానం రాకుండా కేసులో దొరకకుండా ముందస్తుగా పథకం ప్రకారం కననం చేసినట్లు నిందితుడు నరసింహమూర్తి వివరించారు. హత్యకు సంబంధించి సాక్ష్యాలు దొరక్కుండా ఉండేందుకు ఉద్దేశపూర్వకంగా పథకం ప్రకారం సెల్ ఫోన్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినట్లు పోలీసుల విచారణలో నిందితుడు ' తెలపడం జరిగింది..ఎట్టకేలకు మహిళ హత్య కేసును చేదించిన ట్రైని డి.ఎస్.పి ఉదయ పావని , సీఐలు రాజకుమార్ ,నగేష్ బాబు ' ఏఎస్ఐ ముత్యాలప్ప , హెడ్ కానిస్టేబుల్ రమణ , కానిస్టేబుల్ నవీన్ ను పెనుకొండ డి ఎస్ పి వెంకటేశ్వర్లు అభినందించారు.

# మరుట్ల విద్యుత్ సబ్స్టేషన్లో అలారం బెల్లులు అమర్చండి..

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం మరుట్ల రెండో కాలనీ గ్రామంలో ప్రభుత్వం విద్యుత్ సబ్స్టేషన్ ఉన్నది, ఈ సబ్ స్టేషన్ లో గత మూడు సంవత్సరాల నుంచి కరెంట్, పిడట్రిప్అయినప్పుడు అలారం(బెల్లులు) ఆల్ ఫ్రీడర్స్ అలారం పనిచేయడం లేదని విద్యుత్ సబ్స్టేషన్ ఆపరేటర్స్, కన్స్యూమర్స్ వాపోయారు,కావున విద్యుత్ జిల్లా మండల అధికారులు ఎస్సీ ,డిఈ, ఏడి,ఏఈ, గారు వెంటనే స్పందిం చి మరుట్ల రెండవ కాలనీ విద్యుత్ సబ్స్టేషన్ లో అలారమ్స్ ను ఆల్ ఫీడర్స్ అలారమ్స్ ను వెంటనే మరమ్మతులు చేయించి మరుట్ల రెండో కాలనీ విద్యుత్తు సబ్ స్టేషన్ లో రైతులు ఇబ్బంది ఎదురుకోకుండా చూడవలసిందిగాకోరుచున్నారు.



## జూదరుల అరెస్ట్

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని రామాపురం గ్రామ సమీపంలో వక్క తోటలో మంగళవారం జూదమాడుతున్న ఐదుగురిని పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వీరేష్ తెలిపారు. జూదరుల నుంచి రూ.3400 నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసుకొని కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్సై వీరేశ్ తెలిపారు. గ్రామాలలో మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగు, కర్ణాటకకు ఇసుక అక్రమ రవాణా, కర్ణాటక మద్యం విక్రయాలు తదితర వాటిని విక్రయిస్తున్న ప్రోత్సహిస్తున్న అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారినైనను ఉపేక్షించేది లేదని ఎస్ఐ వీరేశ్ తెలిపారు.. గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఎస్సై కోరారు. సమాచారం తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## యువకుడిపై బీరు బాటిల్‌తో దాడి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని బళ్లారి బైపాస్ రోడ్డులో ఉన్న ఎంజి పెట్రోల్ బంక్ సమీపంలో రాజేంద్రశక్తి అనే యువకుడి పై కొందరు యువకులు బీరు బాటిల్ తో దాడి చేసి గాయపరిచిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితుడు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని రాజీవ్ కాలనీ 5వ రోడ్డుకు చెందిన అజ్జు దుర్గ అనే ఇద్దరు యువకులతో పాటు మరో ముగ్గురు యువకులు దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు తెలిపాడు. తీవ్రంగా గాయపడిన తనని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రెండు రోజుల పాటు ఎర్ర బ్యాడ్జీలతో నిరసనలు

### - ఏపీ పిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్



రాయదుర్గం, మేజర్ న్యూస్: నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ (ఏపీఎస్ ఆర్టీసీ ) నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఏపీపీటీడీ ఉద్యోగుల సమస్యల మీద వైస్ చైర్మన్ మరియు విజయవాడ మేనేజింగ్ డైరెక్టర్ కు గత నెల 25 వ తేదీన మెమొరాండం ఇచ్చినా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనందున నేటి నుండి రెండు రోజుల పాటు (2 మరియు 3వ తేదీల్లో) నిరసనలు చేపట్టనున్నట్లు ఎన్ఎంయూఏ డిపో కార్యదర్శి హెచ్ టీ స్వామి మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. బుధ, గురువారము రెండు రోజులు రాయదుర్గం డిపో నందు ఉదయం ఐదు గంటల మొదటి డ్యూటీ నుండి ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలియజేయాలని డిపో కమిటీ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. కావున డిపోలో అందుబాటులో ఉన్న రాష్ట్ర, జోనల్, రీజినల్ నాయకులతో పాటు ఇతర ఉద్యోగులందరూ హాజరై నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## చీపులేటి గ్రామంలో పెన్షన్ల పంపిణీ..

మడకశిర మేజర్ న్యూస్:ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సత్య సాయి జిల్లా మడకశిర నగర పంచాయతీ పరిధిలో గల చీపులేటి గ్రామంలో మంగళవారం



నాడు ఉదయం ఆరు గంటల నుండి సచివాలయ సిబ్బంది నలిని అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు,తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మరియు ఇతర అర్హులకు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్లు అందజేయడం జరిగినది.లబ్ధిదారులకు ప్రతి నెల సమయానికి పెన్షన్ అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి మరియు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి, గడపగడపకు వచ్చి పెన్షన్ డబ్బులను అందిస్తున్న సచివాలయ సిబ్బంది,నలిని కి, పెన్షనర్లు,ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన జట్టుకు బహుమతులు అందజేత..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండలంలో గల గౌడనహళ్లి, గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రికెట్ పోటీలను నిర్వహించారు ఈ క్రికెట్ టోర్నమెంట్, పోటీలను జమ్మానిపల్లి, గ్రామస్తుల తరపున ఆర్గనైజేషన్ చేసి నిర్వహించడం జరిగినది.ఈ ఫైనల్ మ్యాచ్లో రెండు జట్లు పోటీపడి ఫ్రెండ్స్ లెవెన్ జట్టు విజేతగా నిలిచి బహుమతులను దక్కించుకుంది.

## ఎస్సీ వర్గీకరణపై వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఖరిని స్పష్టం చేయాలి

### - ఎంఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా వైకే. విశ్వనాథ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ పై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన వైఖరిని స్పష్టం చేయాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ ఎం ఎస్ పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని ప్రెస్ క్లబ్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024 ఆగస్టు 01న గౌరవ సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ న్యాయమైందని, ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకి ఉందని తీర్పు వెలువడిన నేపథ్యంలో దేశంలోని అన్ని వర్గాలు, అన్ని పార్టీలు వర్గీకరణను స్వాగతించాయన్నారు. కానీ వైఎస్ఆర్సీపి అధినేత ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం పెదవి విప్పలేదన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణ కోసం పరితపిస్తూ ముందుకు పోతున్న కుటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ఎస్సీ వర్గీకరణ పై తమ వైఖరిని వెల్లడించకపోతే వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి మాదిగల సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కొంతమంది దళారులను పోగుచేసుకునీ మాదిగ జాతిని విచ్ఛిన్నం చేయాలని చూస్తే మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయనాయకులు డాక్టర్ సామ్రాట్ మధు,ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హరిగోపాల్, ఎం ఎస్ పి అనంతపురం జిల్లా అధ్యక్షులు బందారు కదిరప్ప, సత్యసాయి జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు, నాయకులు నరసింహులు, మారెప్ప, పెన్నప్ప, ఓబులేష్ ,వాసు, భూపతి మాదిగ పామిడిలాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తుతెలియని మహిళా మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సోమవారం రాత్రి గుర్తు తెలియని మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమెను సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిందని ఓ వ్యక్తి ఆమెను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేర్చి అతను అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. ఆమె పేరు మౌనిక అని తెలిపినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ సంఘటనకు సంబంధించి పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సదరు మృతి చెందిన మహిళ పూర్తి వివరాలను ఆమెకు సంబంధించిన సహాయకుల పేర్లు ఆమె అడ్రస్ లేకుండా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎలా చేర్చుకున్నారు అనేది అనుమానాస్పదంగా మారింది. దీనితోపాటు ఆమె తలకు తీవ్ర గాయాలు అయ్యాయని ఆసుపత్రిలో చేర్పిన వ్యక్తి ఆమెపై దాడి చేశాడా అనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. కనీస విచారణ చిరునామా కూడా లేకుండా ఆమెకు సంబంధించి ఎలాంటి ఆనవాళ్ళు లేకుండా ఆసుపత్రిలో ఆమెను చేర్చుకోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రి సిబ్బంది సాధారణంగా సౌమ్యంగా ఉన్న వారిపై కేకలు వేయడం వారిని ఇష్టానుసారంగా మాట్లాడడం వారికి అలవాటు కానీ ఇలా సంఘటన జరిగిన తర్వాత దానిపై ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్న వాటిని ఉన్నతాధికారులు కనీసం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో పరిస్థితి దిగజారిపోయిందంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అంశానికి సంబంధించి ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో లేచి చూద్దాం.

## రైలులో నుంచి పడి యువకుడు మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : తాటిచెర్ల గార్లదిన్నె రైల్వే స్టేషన్ లో పరిధిలో గుర్తు తెలియని రైలులో నుంచి పడి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. 30 నుంచి 30 ఏళ్ల వయసు లోపు ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. అతని వద్ద యాదగిరి యశ్వంతపూర్ టికెట్ ఉన్నట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. ప్రమాదవశాత్తు రైలులో నుంచి పడి పక్కనే ఉన్న ట్రాక్ పై పడి మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో సంఘటన స్థలాన్ని రైల్వే ఎస్సై వెంకటేష్ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వృద్ధుడికి తీవ్ర గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని తాటిచెర్ల రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు కింద పడి గుర్తు తెలియని వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతనిని 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.